## 15

## ఆత్మ నివసించు గృహము ...

# గృహములో ఆనందం

## (గలతీయులకు 5:22, 23)

ఈ పాఠ్యక్రమములో మనము ఒక గృహములో ఆత్మఫలములు ఉన్నవో లేవో నిశ్చయించుట ద్వారా విజయవంతమైన గృహమును కలిగియుండుట ఎట్లు అని చర్చించుచున్నాము. "అయితే ఆత్మ ఫలమేమనగా ప్రేమ, సంతోషము, సమాధానము, ధీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము. ఇట్టివాటికి విరోధమైన నియమమేదియు లేదు" అని పౌలు అన్నాడు (గలతీయులకు 5:22, 23).

ఈ పాఠము ఆత్మ ఫలములలో రెండవ గుణమైన "సంతోషము" అనే దానిపై దృష్టి కేంద్రీకరించినది. మనము ఒక విజయవంతమైన గృహమును నిర్వచించేటప్పుడు, అన్నింటికంటే కూడ అది సంతోషకరమైన గృహము అని చెప్పుతాము. ఈ స్వభావము మరొక ఆవశ్యకతతో సంబంధము కలిగియుంది: ఒక ఆనందభరితమైన గృహమే సంతోషకరమైన గృహము. ఒక గృహం ఐక్యమత్యంగా ఉంది కాని యితరులకు దుఃఖం మరియు విషాదాన్ని తప్ప మరి దేనిని అందించలేని గృహం విజయవంతమైన గృహము కానేరదు.

సంతోషానికి మూలమేది? ప్రాపంచిక వృద్ధి వలన లేదా ఆస్తులను కూడబెట్టుట వలన సంతోషమనేది వస్తుందని మనము అనుకొన వచ్చు. వాస్తవానికి, అధిక డబ్బువలన కలుగు భద్రతను మరియు సుఖ జీవితమును అంచనా వేయుటవలన ప్రశాంతంగా ఉండొచ్చు. పేదరికము అనేది సుగుణం కాదు. ఏది ఏమైనప్పటికి, డబ్బును ఎక్కువగా కలిగియున్నవారు దాదాపు అధికశాతం సంతోషకరమైన గృహాలను కలిగి యుండగా, కొద్దిగా డబ్బుగలవారు సంతోషకరమైన గృహములను కలిగియున్నారు. కాబట్టి గృహములో సంతోషమనేది డబ్బు వలన గాని లేదా ఆస్థిపాస్తులను కలిగియుండుటవలన గాని రాదు.

*సంతోషమనేది విమోచనవలన వచ్చును.* గృహములో ఉన్నవారు రక్షింపబడియున్నట్టయితే లేక క్రీస్తుచే విమోచింపబడియున్నట్టయితే గృహములో సంతోషమనేది వ్యాపించియుండును. క్రొత్తనిబంధనలో కనుగొనబడిన విధముగా సంతోషము యొక్క స్వభావమును చర్చించుట ద్వారా మనము అట్టి సంతోషాన్ని ప్రదర్శించవలసిన వారమైయున్నాము. మరియు అప్పుడు మన గృహములలో ఇటువంటి సంతోషమును కలిగియుండుటకు కావలసినదేమిటో చూసెదము.

### సంతోషము యొక్క స్వభావము

క్రొత్త నిబంధనలో మరియు గృహములో "ఆనందంతో" ఉన్నవేవో ఆలోచించుట ద్వారా

నిజమైన ఆనందం విమోచన ద్వారా లభించునని స్పష్టమగుచున్నది.

## సంతోషము యొక్క ప్రాధాన్యత

క్రొత్త నిబంధన ఆనందముతో నిండియుంది! క్రొత్త నిబంధనలో "సంతోషమునకైన" పదము *chara.* క్రొత్త నిబంధన "సంతోష గ్రంథమని" William Barclay అన్నాడు. "క్రొత్త నిబంధనలో *chairein* అనే క్రియా పదము అనగా "సంతోషము" అనే పదమ 72 సార్లు కనిపిస్తుందని, మరియు *chara* అనగా "ఆనందము" అనే పదము 60 సార్లు కన్పిస్తుందని చెప్పాడు.[1]

క్రొత్తనిబంధనలో ప్రతిమాట కూడ దేవుడు మనము సంతోషమును అనుభవించాలని కోరుకొన్నట్లుగా సూచిస్తున్నాయి. యేసు క్రీస్తు పుట్టుక "మహా సంతోషకరమైన సువార్త" (లూకా 2:10). "మీయందు నా సంతోషము ఉండవలెననియు, మీ సంతోషము పరిపూర్ణము కావలెననియు, ఈ సంగతులు మీతో చెప్పుచున్నాను" అని క్రీస్తు అన్నాడు (యోహాను 15:11). యేసు పునరుత్థానుడైనాడు అని చెప్పబడిన తరువాత, శిష్యులు "మహా ఆనందముతో" వెళ్ళిరి (మత్తయి 28:8). క్రొత్తనిబంధన వ్రాసినవారు శుభవచనములు తెలుపుచున్నప్పుడు గాని లేదా వీడ్కోలు తీసుకొనుచున్నప్పుడుగాని వారు తరచుగా *chara* అను పద రూపమును వాడిరి (చూడు 2 కొరింథీయులకు 13:11 మరియు యాకోబు 1:2).

## సంతోషము కానిదేది

క్రొత్త నిబంధనలో వర్ణించబడిన "సంతోషము" (*chara*) సాధారణముగా అన్ని సమయాలలో అనుభవించు కేవలం సంతోషకరమైన భావననో, లేదా ఉల్లాసమునో సూచించుట లేదు. ఎందుకు?

1. *ఫిలిప్పీయులకు 4:4 చెప్పుచున్నదానిని బట్టి:* "ఎల్లప్పుడును ప్రభువునందు ఆనందించుడి, మరల చెప్పుదును ఆనందించుడి" (ఫిలిప్పీయులకు 3:1 మరియు 1 థెస్సలొనీకయులు 5:16 చూడు). ఈ వచనములను గూర్చి సూచించుచున్న రెండు వాస్తవములేవనగా, సంతోషమనేది కేవలము "సంతోషకరమైన భావన కాదు." ఎందుకనగా ఒకటి ఈ వాక్యము "ఎల్లప్పుడు" అనే మాటను ఉపయోగించుచున్నది. ఒక వ్యక్తి ఎల్లప్పుడు సంతోషముగా నుండలేడు. రెండవది ఈ వాక్యము ఆనందించమని *ఆజ్ఞాపించుచున్నది.* సంతోషము. ఒక అనుభవము, ఆజ్ఞాపించుటకు అసాధ్యమైనది.

2. *సంతోషముతో ముడి పెట్టబడిన విషయములను కాబట్టి.* సంతోషమనేది నిలకడగా మరియు ఓపికతో చేయవలసినది. కొలొస్సయులకు 1:11, 12లో, పౌలు కొలొస్సయులకు "ఆనందముతో కూడిన పూర్ణమైన ఓర్పును, దీర్ఘశాంతమును కనుపరచునట్టు ఆయన మహిమ శక్తినిబట్టి సంపూర్ణ బలముతో బలపరచబడవలెననియు, తేజోవాసులైన పరిశుద్ధుల స్వాస్థ్యములో పాలివారమగుటకు మనలను పాత్రులనుగాచేసిన తండ్రికి మీరు కృతజ్ఞతాస్తుతులు చెల్లింపవలెననియు దేవుని బతిమాలుచున్నాము" అని పౌలు కొలొస్సయుల కొరకు ప్రార్థించాడు. ఆనందం అంటే, యిబ్బంది లేని పరిస్థితులు కాదు. కానీ, అటువంటి క్లిష్టపరిస్థితులలో సహించుగలుగునట్లు అది శక్తి, ప్రభావము – నిలకడ – ఓపికతో సంబంధము కలిగియున్నది.

అలాగే పరిశుద్ధులను గూర్చిన మంచివార్త వినినప్పుడు సంతోషమనేది కలుగును మనము మన తోటి క్రైస్తవులను గూర్చి విన్నప్పుడు మనము సంతోషించెదము. యోహాను ఎవరికైతే పత్రిక వ్రాసినాడో వారితో కలిసియుండాలని కోరుకొన్నట్లుగా సూచించాడు మరియు "మీ సంతోషము పరిపూర్ణము" కావాలని వారితో చెప్పాడు (2 యోహాను 12). 2 కొరింథీయులకు 7:6, 7, 13లో, కొరింథీయుల మారుమనస్సు మరియు ఆసక్తిని గూర్చి విని సంతోషించాడని పౌలు చెప్పాడు. ఆయన ఫిలిప్పీయులకు వ్రాసినప్పుడు, వారు ఆయనకు ఆయన పనిలో సహాయము చేయ గలిగినందులకు "ప్రభువునందు మిక్కిలి సంతోషించితిని" అని అన్నాడు (ఫిలిప్పీయులకు 4:10; ఫిలేమోను 7 కూడ చూడు).

దీనికి అదనముగా, నిజమైన సంతోషము క్రమశిక్షణతోను మరియు పరీక్షతోను సంబంధము కలిగియుంది. "మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి మీరు నానా విధములైన శోధనలలో పడునప్పుడు, అది మహానందమని యెంచుకొనుడి" (యాకోబు 1:2) అని యాకోబు చెప్పాడు. ప్రారంభ క్రైస్తవులు హింసించబడినప్పుడు ఆ హింసను బట్టి వారు సంతోషించిరి (అపొస్తలుల కార్యములు 5:41; 2 కొరింథీయులకు 6:10; 1 పేతురు 4:13 కూడ చూడు).

3. *పౌలు యొక్క వైఖరిని బట్టి.* ఫిలిప్పీయులకు పత్రిక వ్రాసినప్పుడు ఆయన ఖైదిగా చెరసాలలో ఉన్నాడు, దాదాపుగా మరణాన్ని ఎదుర్కొనవలసినవాడై యున్నాడు (ఫిలిప్పీయులకు 1:20) – అయినప్పటికి ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక ఆనందకరమైన పత్రికయైయున్నది! ఆ పుస్తకములో "ఎల్లప్పుడు ఆనందించుడి" అని వ్రాసినప్పుడు క్రైస్తవులు చింతలేని, ఉదాసీనత గల సంతోషాన్ని మరియు చలనంలేని భావనను కలిగియుండాలని ఖచ్చితముగా చెప్పుటలేదు.

**సంతోషమంటే ఏమిటి**

అయితే సంతోషమంటే కేవలము ఒక మంచి ఉద్వేగము లేదా సంతోషకరమైన భావన కానట్టయితే, బైబిలు చెప్పు నిజమైన సంతోషమంటే ఏమిటి? *క్రొత్తనిబంధనలో, సంతోషమనేది ఆత్మీయ విలువలతో జత చేయబడింది.*

1. *క్రీస్తుతో కలిసియుండుట.* యేసు ఉన్నచోటకి నడిపించబడిన నక్షత్రాన్ని చూచినప్పుడు తూర్పు దేశ జ్ఞానులు సంతోషించిరి (మత్తయి 2:10). పునరుత్థానుడైన క్రీస్తును చూసినప్పుడు శిష్యులు సంతోషమునొందిరి (యోహాను 20:20; లూకా 24:52). జక్కయ్య యేసును సంతోషముతో అహ్వానించెను (లాకా 19:6).

2. *క్రైస్తవుడగుట లేదా రక్షించబడుట.* ఐతియోపీయుడైన నపుంసకుడు రక్షించబడిన తరువాత "ఆయన సంతోషించుచూ తన త్రోవను వెళ్లెను" (అపొస్తలుల కార్యములు 8:39). థెస్సలొనీకయులు "పరిశుద్ధాత్మవలన కలుగు ఆనందముతో గొప్ప ఉపద్రవమందు" "దేవుని వాక్యం అంగీకరించిరి" లేక క్రైస్తవులైరి (1 థెస్సలొనీకయులకు 1:6).

3. *ఇతరులు రక్షింపబడినారని తెలుసుకొనుట.* దీనికి అదనముగా, ప్రజలు రక్షించబడిరని లేదా ఇతర శిష్యులు విశ్వాసముగా ఉన్నారని తెలుసుకొనినప్పుడు నూతన నిబంధన కాలములోని క్రైస్తవులు ఆనందించిరి. తప్పిపోయిన వారు రక్షింపబడినప్పుడు దేవుడు సంతోషించును (లూకా 15). అన్యజనులు రక్షింపబడిరన్న వార్త విశ్వాసులైన యూదులలో

"మహా ఆనందమును" కలిగించెను (అపొస్తలుల కార్యములు 15:3). కొలొస్సయుల యొక్క నిలకడస్థితిని చూసి (కొలొస్సయులకు 2:5) మరియు థెస్సలొనీకయుల ప్రేమ మరియు సంతోషమును చూసి పౌలు సంతోషించాడు (1 థెస్సలొనీకయులకు 3:6-9). క్రైస్తవులు సత్యమందు నడుచుటను బట్టి యోహాను సంతోషించెను (2 యోహాను 4).

మరలా, ఫిలిప్పు చెరసాలలో పాటలు పాడగలిగిన సంతోషకరమైన వ్యక్తియై మరియు తాను రోమా చెరసాలలో ఉన్నప్పటికిని (అపొస్తలుల కార్యములు 16:25), మరియు "ఎల్లప్పుడు ఆనందించుడి" అని చెప్పి వ్రాయగల పౌలును గూర్చి ఆలోచించవచ్చు, అసలు వాస్తవముగా ఈయనను సంతోషింపచేసిందేమిటి? అతని యొక్క అంతిమ సంతోషమేమిటి? రక్షింపచేయుటలో భాగమై ఉండుటయే అతనికి సంతోషం. ఫిలిప్పీయులు ఆయన యొక్క "ఆనందమును కిరీటమునై" ఉండిరి (ఫిలిప్పీయులకు 4:1). థెస్సలొనీకయులకు ఆయన వ్రాస్తు "ఏలయనగా మీ నిరీక్షణయైనను ఆనందమైనను అతిశయకిరీటమైనను ఏది? మన ప్రభువైన యేసుయొక్క రాకడ సమయమున ఆయన యెదుట మీరేగదా" అని అన్నాడు (1 థెస్సలొనీకయులకు 2:19, 20). అయనచే మారుమనస్సు పొందినవారు రక్షించబడిరనియు మరియు విశ్వాసులై యున్నారనియు తెలుసుకొనుటను బట్టి పౌలుకు సంతోషం కలిగెను.

**పరిశుద్ధాత్మ ఫలముగా సంతోషము**

బైబిల్ పరమైన సంతోషము రక్షించబడటంతో సంబంధమును కలిగియుంది కాబట్టి సంతోషమనేది పరిశుద్ధాత్మ వరములలో భాగమని చెప్పుట సరియైనది. ఎందుకు?

1. *మనము పరిశుద్ధాత్మ ద్వారా రక్షించబడితిమి గనుక.* మనలను రక్షించుటలో పరిశుద్ధాత్ముడు ప్రాముఖ్యమైన పాత్రను కలిగియున్నాడు. మనము నీటి మూలముగాను మరియు ఆత్మమూలముగాను జన్మించాము (యోహాను 3:3, 5), మరియు "పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగజేయుట ద్వారాను మనలను రక్షించెను" (తీతు 3:5). మనము పరిశుద్ధాత్ము ద్వారా ప్రేరేపించబడిన వాక్యమునకు విధేయులైనప్పుడు ఇట్టి పాపములను కడిగివేసుకొనుట జరుగును. మనము కూడ పెంతెకొస్తను పండుగ దినమున ప్రజలు క్రీస్తునందు విశ్వసించినట్లే విశ్వసించి బాప్తిస్మము పొంది, పాపక్షమాపణ పొందవచ్చును (అపొస్తలుల కార్యములు 2:38).

2. *ఎందుకనగా, మనము రక్షించబడినప్పుడు పరిశుద్ధాత్మను పొందుచున్నాము.* మనము రక్షించబడినప్పుడు, మనము దేవునికి లోబడుట (అపొస్తలుల కార్యములు 5:32) ద్వారా దేవుని పిల్లలమైనప్పుడు మనకు పరిశుద్ధాత్మ ఇవ్వబడుతుంది (గలతీయులకు 4:6). మనము మారుమనస్సు పొంది బాప్తిస్మము పొందినప్పుడు (అపొస్తలుల కార్యములు 2:38) యిది జరుగుతుంది. క్రైస్తవుడు విమోచింపబడినప్పుడు లేక రక్షింపబడినప్పుడు "పరిశుద్ధాత్మ మనలో నివసించును."[2]

మనము "ఆత్మచే రక్షించబడితిమి" కాబట్టి మరియు మనము నీతిమంతులుగా తీర్చబడినప్పుడు మనము "పరిశుద్ధాత్మను పొందుదుము" కాబట్టి ఇదే మనము సంతోషముగా నుండుటకు కారణము - ఇది రక్షణ యొక్క ఫలితమును - ఆత్మఫలములలో భాగమునైయుండవలెను. మనము రక్షించబడుట వలన వచ్చు ఈ సంతోషము కేవలము

మంచి అనుభవము లేదా ఎల్లప్పుడు నవ్వుతూ ఉండుటకు అవకాశము కాదు కాని, ఇది పరిస్థితులు దుఃఖకరముగా మారినప్పుడు కూడ ఈ సంతోషము అలాగే నిలిచియుండును – ఎందుకనగా మనము అటువంటప్పుడు కూడ రక్షణలోనే కొనసాగుతాము కాబట్టి సంతోషము కొనసాగును.

**కుటుంబములో సంతోషము**

కుటుంబములో సభ్యులముగా మన జీవితములో ఈ సంతోషాన్ని కలిగియున్నట్టయితే అప్పుడు మన గృహాలు సంతోషకరమైనవిగా ఉండును. దేవునితో సమాధానపడుట వలన వచ్చిన సంతోషము మరేయితర సంతోషకరమైన భావనకంటే కూడ లోతైనది. ఇది లోపల దాగియున్న సంతోషము లేదా తృప్తికరమైన అనుభవము. శ్రేయస్సుకరమైన ఈ భావన విరుద్ధమైన పరిస్థితుల వలన త్రోసివేయబడదు. క్షేమము మరియు శ్రేయస్సులనేవి ఎప్పుడు కూడ అలాగే ఉండవు. దుఃఖ సమయాలు మరియు నిరుత్సాహకరమైన సంఘటనలు కూడ సంభవిస్తాయి. మన సంతోషము భూ సంబంధమైనవాటిపై లేదా ప్రాపంచిక విలువలపై ఆధారపడియుండే వాటిని "చిమ్మెటయు తుప్పును తినివేయును; దొంగలు కన్నము వేసి దొంగిలెదరు" అవి కనుగొందురు (మత్తయి 6:19). లోకసంబంధమైనవి శాశ్వతమైనవి కావు. కాబట్టి అటువంటి వాటిపై మనము మన సంతోషాన్ని నిలిపినట్టయితే అవి మాయమైపోయినప్పుడు మన సంతోషకరమైన గృహము ఇక ఎన్నటికి సంతోషమైనదిగా ఉండదు.

అయినప్పటికి, మన సంతోషము ఆత్మీయమైన ఆశీర్వాదములపై – రక్షణానుభవముపై మరియు నీతిమంతులుగా తీర్చబడిన అనుభవం పై ఆధారపడియుండిన యెడల – అప్పుడు సంతోషమనేది ఎల్లప్పుడు నిలిచియుండును. అటువంటి సంతోషము జీవితమును జ్ఞానముతో నింపును మరియు మన భారమును తేలికపరచును. విషాదం సంభవించినప్పుడు ఒక క్రైస్తవుడు, "ఇలా జరిగినందుకు నేను చింతించుచున్నాను, దీనిని భరించుట కష్టము; కాని చివర్లో అది అంత ముఖ్యమైన విషయమేమీ కాదు. ఎందుకంటే, నేను రక్షింపబడియున్నాను. నేను ఇంకను నా దేవునితో నిత్యత్వాన్ని గడుపుదును" అని అనవచ్చు.

కుటుంబములో ప్రతి సభ్యుడు దేవునితో సమాధానపడినాడు కాబట్టి ఆ కుంటుంబము సమస్యలను కలిగియుండదని ఖచ్చితముగా చెప్పలేము. ఏది ఏమైనప్పటికి కుటుంబములోని ప్రతి ఒక్కరు విశ్వాసులైన క్రైస్తవులైతే ఆ వివాహము చాలా కాలము ఉండును. ఆ గృహము సంతోషముగా ఉండును.

## సంతోషము యొక్క స్వభావము

విమోచనవలన గృహములలో సంతోషము వచ్చునని స్థిరపరుచునట్లుగా సహాయపడుటకు మనమేమి చేయగలము?

**విశ్వాసులైన క్రైస్తవులగుట**

సంతోషాన్ని పొందుటలో ప్రాముఖ్యమైన మెట్టు విశ్వాసంగల క్రైస్తవులగుట. ఈ గద్దింపు రెండు భాగాలను కలిగియుంది: (1) క్రైస్తవులగుట, మరియు (2) నమ్మకమైన

క్రైస్తవులగుట మనవరకు మనం విమోచింపబడకపోతే మన గృహాలలో విమోచనవలన కలుగు సంతోషమును ఎదురుచూడ లేము. ప్రభువు మనలను రక్షించాలని కోరుకొంటున్నాడు మరియు రక్షించుటకు వేచియున్నాడు; కాని ఆయనకు లోబడి రక్షింపబడడం అనేది మనకు చెందినది.

**విశ్వాసియైన క్రైస్తవుని వివాహము చేసుకొనుట**

క్రైస్తవులుగా ఉండుట ఎంత ప్రాముఖ్యమైనదో దాదాపు విశ్వాసియైన క్రైస్తవుని పెండ్లి చేసుకొనుటయనేది అంతే ప్రాముఖ్యమైనది.[3] ఈ ప్రాముఖ్యమైన విషయము నిర్లక్ష్యము చేయబడింది. కొన్ని రకాల మత శాఖలకు చెందినవారు తమ విశ్వాసానికి వెలుపటి వారిని వివాహము చేసుకొనకూడదని ఒక నియమాన్ని ఏర్పరుకొంటారు. ముస్లింలు, యూదులు కథోలిక్‌లు చివరికి కొంతమంది ప్రొటస్టంట్లు కూడ ఈ నియమాన్ని కలిగియున్నారు. ఇంకా పెండ్లిచేసుకోని వారిని విశ్వాసియైన క్రైస్తవ భాగస్వామిని ఎంచుకోమని మనము ప్రోత్స హించవలసినవారమైయున్నాము.

క్రైస్తవులు కాని భాగస్వామిని పెండ్లిచేసుకొని అప్పుడు క్రైస్తవులు కాక ఇప్పుడు క్రైస్తవులుగా మారినవారిని బట్టి దేవునికి కృతజ్ఞతాస్తులు తెలియజేసుకుంటున్నాను. క్రైస్తవులు కానివారిని పెండ్లిచేసుకొన్నప్పటికిని ఇంకను దేవుని సేవలో కొనసాగుచున్న విశ్వాసులైన క్రైస్తవ స్త్రీ మరియు పురుషులను బట్టి దేవునికి కృతాజ్ఞతాస్తుతులు తెలియజేసుకుంటున్నాను. కొంతమంది తమ యొక్క భాగస్వాములనుండి ఎటువంటి సహాయము పొందకయే వారి ప్రమేయం లేకుండానే వారి పిల్లలను క్రైస్తవులుగా ఉండునట్లు పెంచి పోషించిరి. ఏది ఏమైనప్పటికి గుణాంకాలను బట్టి క్రైస్తవులు కాని వారిని వివాహము చేసుకొనుట వలన పర్యవసానాలు దేవుని యొక్క పనికి హానికరముగానున్నవి. కావున క్రైస్తవులు నమ్మకమైన క్రైస్తవులను వివాహము చేసుకొనుట ఎంతో ప్రాముఖ్యం.

మనము 2 కొరింథీయులకు 6:14-16లో ఒక ప్రాముఖ్యమైన అంతర్భావమును చూడవచ్చు:

> మీరు అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి. నీతికి దుర్నీతితో ఏమి సాంగత్యము? వెలుగునకు చీకటితో ఏమి పొత్తు? క్రీస్తునకు బెలియాలుతో ఏమి సంబంధము? అవిశ్వాసితో విశ్వాసికి పాలెక్కడిది? దేవుని ఆలయమునకు విగ్రహములతో ఏమిపొందిక? మనము జీవముగల దేవుని ఆలయమై యున్నాము; అందుకు దేవుడీలాగు సెలవిచ్చుచున్నాడు. నేను వారిలో నివసించి సంచరింతును, నేను వారి దేవుడనై యుందును వారు నా ప్రజలై యుందురు.

బహుశా ఈ వాక్యము క్రైస్తవులు కాని వారిని వివాహము చేసుకొనుట తప్పు అన్నట్లు చేయలేదుకాని క్రైస్తవులు కానివారిని పెండ్లి చేసుకోవాలని అనుకునేవారు ఒకసారి భవిష్యత్తును గూర్చి ఆలోచించుటకు ప్రోత్సహించుచున్నది.

**ఇతరులను క్రైస్తవులగునట్లు ప్రోత్సహించుట**

దీనికి అదనముగా, మన కుటుంబములోని ప్రతివారు క్రైస్తవులగునట్లుగా చూచునట్లుగా మనము తప్పక మనవంతు ప్రయత్నము చేయవలెను. *ఈ హెచ్చరికలనేవి ప్రత్యేకముగా*

*తమ పిల్లలు క్రైస్తవులగునట్లుగా ప్రోత్సహించవలసిన తల్లిదండ్రులకు అన్వయించబడినది.* కొన్నిసార్లు తల్లిదండ్రులు, "నేను పిల్లలు చర్చికి వెళ్ళేటట్లు లేదా బాప్తిస్మము పొందునట్లు చేయను ఎందుకంటే, నేను వారి యొక్క నిర్ణయాలపై ఆధిపత్యము చేయాలనుకొనుట లేదు" అని అంటారు. ఎందుకు చేయకూడదు? మనము మన పిల్లలు స్కూల్‌లో బాగా చదవాలని, ఆటలలో బాగా ఆడాలని, మరియు ఇతర కళలలో బాగా ప్రావీణ్యము సాధించాలని, మంచి విద్యను సాధించాలని, మంచి ఉద్యోగము పొందుటకు మరియు జీవితములోని ఇతర విషయాలలో మంచిగా అభివృద్ధి చెందుటకు వారిపై ప్రభావమును చూపాలనుకుంటాము. అయితే మరి వారు క్రైస్తవులగుటకు ఎందుకు మనము లేదా తల్లిదండ్రులు వారిపై ప్రభావమును చూపకూడదు. ఇది మన విలువలను మరియు ప్రాధాన్యతలను ప్రతిబింబించుట లేదా? పిల్లల విషయములలో మనకు ప్రాముఖ్యమైనదేమిటి? భూ సంబంధమైన సంతోషమా? ప్రాపంచిక అభివృద్ధియా? లేదా నిత్యం ఉండేలా పరలోక నివాసముతోపాటు యిక్కడ రక్షణయా? నేను నా పిల్లలు సంతోషముగా ఉండి ప్రధాన విషయాలలో మంచి వాటిని సాధించాలని కోరుకొన్నప్పటికి వారును వారి కుటుంబం రక్షించబడి పరలోకమునకు వెళ్ళాలని కోరుకుంటాను.

ఇంకా మనము మన పిల్లలను లేదా వారి పిల్లలను ఎన్నటికి విడిచిపెట్టరాదు! ఆయినను అమ్మమ్మ, నాన్నమ్మ, మరియు తాతయ్యలు వారి మనమళ్ళను మరియు మనవరాళ్ళను మంచి విషయాలకొరకు ప్రభావితము చేయుటయనేది ఎంత అద్భుతము!

*కుటుంబ సభ్యులు క్రైస్తవులగుటకు ప్రోత్సహించుటలోని ప్రాముఖ్యత క్రైస్తవులు కాని భాగస్వాముల విషయంలో భార్య లేదా భర్తలకు అన్వయించబడుచున్నది.* ఒక క్రైస్తవురాలైన భార్య క్రైస్తవుడు కాని తన భర్తను క్రీస్తు కొరకు గెలుచుటలో తన వంతు ప్రయత్నము చేయవలెను (1 పేతురు 3:1, 2). అదే విధముగా, క్రైస్తవుడైన భర్త క్రైస్తవురాలు కాని తన భార్యను క్రీస్తు కొరకు గెలుచుటలో తనవంతు ప్రయత్నము చేయవలెను. మరలా వారిని విడచి పెట్టుటయనేది కష్టమైనది. కొంతమంది భర్తలు లేదా భార్యలు అనేక దశాబ్దాల వరకు కూడ క్రైస్తవులగుటకు తిరస్కరించిరి కాని తుదకు క్రీస్తులోనికి మార్పుచెందిరి.

మనము మనకు ప్రియమైన వారిని ప్రభువు కొరకు గెలవవలసిన అవసరము కలిగియున్నప్పటికి, చివరికి ప్రభువునకు లోబడుటయనేది మన కుటుంబములోని ప్రతి ఒక్కరి బాధ్యత. మన కుటుంబములో ప్రతి ఒక్కరు సువార్త విన్నారా? క్రీస్తునందు విశ్వసించారా? పాపమునుండి మారుమనస్సు పొందినారా, పాపక్షమాపణకొరకు బాప్తిస్మము పొందిరా లేదా అని ఖచ్చితముగా దృఢపరచుకొనవలసిన వారమైయున్నాం.

**ముగింపు**

మీకు సంతోషమైన గృహము కావాలా? *గృహములో సంతోషమనేది విమోచింపబడుట వలన వచ్చును.* కుటుంబములోని వారందరు విశ్వాసులైన క్రైస్తవులైనట్టయితే, ఆ గృహము ప్రత్యేకమైన సంతోషమును, ఆనందాన్ని, సమాధానాన్ని, మరియు ప్రపంచము అర్థము చేసుకొనలేని మరియు అనుభవించలేని దానిని కలిగియుండును.

నేను ప్రత్యేకముగా క్రైస్తవులు కాని భార్య మరియు తల్లిదండ్రులకు ఒక విషయాన్ని చెప్పాలనుకుంటున్నాను. మరియు వారి ముందు ఒక సదావకాశమును ఉంచాలను

కుంటున్నాను. మీరు ఒక భర్తగా క్రైస్తవునిగా ఉండక లేదా మీ గృహానికై ఆత్మీయ నాయకునిగా వ్యవహరించకుండినట్టయితే నీవు చేయవలసిన బాధ్యతను నీ భార్య తీసుకొన్నట్లుగా చేయుచున్నావు. ఆమెను మీ కుటుంబములోని ఆత్మీయ భావాన్ని చేయునట్లుగా చేయుచున్నావు. నీవు నీ కుటుంబానికి ఆత్మీయ నాయకునిగా నీ బాధ్యతను అంగీకరించవలసినవాడవు కావా? మీరు మీ పిల్లలకు మేలైనది కోరుకుంటారు మరియు వారికి మేలైనదేమిటో మీకు తెలియును. వారు క్రైస్తవులగుట మంచిదని నీకు తెలుసు! ఒక వేళ వారి విషయములో నీవు కోరుకున్నది అదే అయితే, నీవు నీమట్టుకు మొదటి క్రైస్తవుడవై యుండవలసిన వాడవైయున్నావు! మేలైనది ప్రతిది మీరు వారికి ఇవ్వాలనుకుంటారు. వారు ఎన్నడూ కూడ పొందలేని క్రైస్తవ తండ్రి అనే ఒక మంచి బహుమతిని వారికి అందించవచ్చు!

భార్యలైన వారికి కూడ నేనొక మాట చెప్పాలనుకుంటున్నాను: మీరు క్రైస్తవులు కాకుండినట్టయితే, మీరు క్రైస్తవులుగా కావలసినవారై యున్నారు. ఇంకా, ఒక క్రైస్తవుని భార్యగా నీవు నీ భర్తకు లోబడవలసినదానవైయున్నావు. మీ పిల్లలు మీ హృదయాన్ని విచ్ఛినము చేయకుండా నిన్ను ఆశీర్వాదించునట్లుగా మాట్లాడాలంటే మీరు క్రైస్తవులుగా ఉండి, మీ పిల్లలకు దేవునిని ప్రేమించుట ఆయనకు లోబడుటను బోధించండి.

రక్షించబడని ఎవరికైనా నా విన్నపమేమనగా, “దేవునితో సమాధానపడుడని క్రీస్తు పక్షముగా మిమ్మును బతిమాలుకొనుచున్నాను” (2 కొరింథీయులకు 5:20). అక్కడే సంతోషము దాగియున్నది.

---

సూచనలు

[1]William Barclay, *Flesh and Spirit: An Examination of Galatians 5:19-23* (Grands Rapids, Mich.: Baker Book House, 1962), 76. [2]ఈ పదబంధం నేరుగా వాక్యమునుండి తీసుకొన్నది కాదు. అది వాక్య భావం పై ఆధారపడియుంది. రోమీయులకు 8:11లో “మీలో నివసించుచున్న తన ఆత్మ” (1977 NASB) సూచించబడింది. [3]నమ్మకమైన క్రైస్తవులను వివాహం చేసుకొనునట్టు మన పిల్లలను మరియు మనమ సంతానమును ప్రోత్సహించవలెను.